ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నషాముక్త్ భారత్ అభియాన్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు.

2. నీట్ పీజీ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూసేందుకు కేంద్ర మంత్రి జేపి నడ్డా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

3. రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల బదిలీలో అదనపు వాయిదా కింద కేంద్ర ప్రభుత్వం నిన్న ఒక లక్ష తొమ్మిది వేల పందొమ్మిది కోట్ల రూపాయలను విడుదల చేసింది.

4. గ్లాస్గో కామన్ వెల్త్ క్రీడలలో 13 బంగారు పతకాలతో భారత్ నాలుగో స్థానానికి చేరుకుంది.

-------------------------------

**PM-NASHA MUKT ABHIYAN**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా 'నషా ముక్త్ యువా ఫర్ విక్షిత్ భారత్ సంకల్ప్ అభియాన్'ను ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా 100 వారాల దేశవ్యాప్త 'జన్ భాగీదారి' ప్రచారానికి నాంది పలుకుతుంది. దేశవ్యాప్తంగా 10 వేలకు పైగా ప్రాంతాల నుండి యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 'మై భారత్' వాలంటీర్లు, 'మై భారత్' నేషనల్ సర్వీస్ స్కీమ్ వాలంటీర్లు, యువజన క్లబ్‌లు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్జీవోలు, పారిశ్రామిక సంఘాల యువజన విభాగాలు 125కి పైగా భాగస్వామ్య ఆధ్యాత్మిక సంస్థలు కూడా

వర్చువల్ ద్వారా ఈ కార్యక్రమంలో కలుస్తాయి. ఈ ప్రచారంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో అవగాహన కల్పించడానికి ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రీడా ఈవెంట్‌లు, వాకాథాన్‌లు, ధ్యాన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, నుక్కుడ్ నాటకాలు, చర్చా వేదికలు, కళా పోటీలు సామాజిక భాగస్వామ్య కార్యక్రమాలు ఉంటాయి. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను దూరం ఉంచడానికి సానుకూల సామాజిక మార్పుకు రాయబారులుగా మారడానికి వారిని ప్రోత్సహించడమే ఈ చొరవ యొక్క ప్రధాన లక్ష్యం.

**NSD**

--------------------------

**PM-SWAMI VIVEKANANDA CULTURAL YOUTH CENTRE**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సాయంత్రం మైసూరులో స్వామి వివేకానంద కల్చరల్ యూత్ సెంటర్ 'వివేక స్మారక'ను ప్రారంభించారు. 1892లో మైసూరుకు స్వామి వివేకానంద చారిత్రక సందర్శన జ్ఞాపకార్థంగా ఈ స్మారకాన్ని నిర్మించారు. ఆ సమయంలో ఆయన మైసూరు దివాన్ సర్ కె. శేషాద్రి అయ్యర్‌ను కలుసుకున్నారు చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో పాల్గొనడానికి అమెరికా ప్రయాణానికి మైసూరు మహారాజా శ్రీ చామరాజేంద్ర Wadiyar నుండి ఆర్థిక సహాయం పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభనుద్దించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, స్వామి వివేకానంద నిజమైన భారతదేశ ఆత్మను ప్రతిబింబించారని అన్నారు. దేశ యువత ప్రపంచ వృద్ధికి శక్తిగా నిలుస్తోందని ఆయన చెప్పారు.

**S/B – PM MODI**

**NSD**

--------------------------

**REV. UZBEKISTAN FM-INDIA VISIT**

ఉజ్బెకిస్తాన్ విదేశాంగ మంత్రి సాయిదోవ్ బక్తియార్ ఒదిలోవిచ్ ఈరోజు నుండి ఈ నెల 5వ తేదీ వరకు భారతదేశంలో అధికారిక పర్యటన చేయనున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA)

తెలిపిన వివరాల ప్రకారం, ఈ పర్యటనలో భాగంగా ఒదిలోవిచ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో కూడా సమావేశమవుతారు. ఆయన ఢిల్లీలో జరగనున్న ఒక బిజినెస్ ఫోరమ్‌లో కూడా పాల్గొననున్నారు.

**NSD**

**-------------------------**

**NADDA-NEET PG REVIEW**

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా నీట్-పీజీ 2026 పరీక్షను సజావుగా, సురక్షితంగా, పారదర్శకంగా సాంకేతికతతో నిర్వహించే ఏర్పాట్లను సమీక్షించారు. ఈ నెల 30వ తేదీన ఈ పరీక్ష జరగనుంది. ఈ సమావేశంలో, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్, టెక్నాలజీ భాగస్వాములు పరీక్ష నిర్వహణలో పాలుపంచుకుంటున్న ఇతర భాగస్వాముల సన్నాహాలను మంత్రి అంచనా వేశారు. పరీక్షా లాజిస్టిక్స్, అభ్యర్థుల సౌకర్యార్థం తీసుకున్న చర్యలు, భద్రతా విధానం నీట్-పీజీ 2026 కోసం ప్రవేశపెట్టిన సాంకేతిక ఆధారిత చర్యల గురించి ఆయనకు వివరించారు. వదంతులను నమ్మి మోసపోవద్దని, కేవలం ఎన్‌బీఈఎంఎస్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జారీ చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని అభ్యర్థులను నడ్డా కోరారు. పరీక్ష ప్రారంభానికి కొద్ది సమయం ముందు అత్యంత సురక్షితమైన, ఎన్‌క్రిప్ట్ చేసిన సమయపాలనతో కూడిన ప్రక్రియ ద్వారా తుది ప్రశ్నపత్రం ఎంపిక చేస్తారని షెడ్యూల్ చేసిన సమయం వరకు దాని గోప్యతను కాపాడటానికి బహుళ స్థాయిల సాంకేతిక కార్యాచరణ రక్షణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నీట్-పీజీ 2026 కోసం మొత్తం 2 లక్షల 73 వేల 183 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 12.5 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలియచేసింది. ఈ పరీక్ష 340 నగరాలు 13 వందలకు పైగా పరీక్షా కేంద్రాలలో ఒకే షిఫ్ట్‌లో నిర్వహిస్తారు.

**NSD**

**-------------------------**

**CENTRE- STATE INSTALMENT**

ఆగస్టు 10న జరగాల్సిన సాధారణ నెలవారీ బదిలీతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల బదిలీలో అదనపు వాయిదా కింద కేంద్ర ప్రభుత్వం నేడు ఒక లక్ష తొమ్మిది వేల పందొమ్మిది కోట్ల రూపాయలను విడుదల చేసింది. రాష్ట్రాలు మూలధన అభివృద్ధి వ్యయాలను వేగవంతం చేయడానికి మరింత వెసులుబాటు కల్పించడమే ఈ అదనపు వాయిదా ఉద్దేశమని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మంత్రిత్వ శాఖ విడుదల చేసిన రాష్ట్రాల వారీగా వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ 19,208 కోట్ల రూపాయలతో అత్యధిక వాటాను పొందగా, ఆ తర్వాతి స్థానాల్లో బీహార్ 10,845 కోట్లు, మధ్యప్రదేశ్ 8,010 కోట్లతో నిలిచాయి. పశ్చిమ బెంగాల్ 7,866 కోట్ల రూపాయలు మహారాష్ట్ర 7,022 కోట్లు పొందాయి. చిన్న రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు కూడా తమ వాటాను అందుకున్నాయి.

**NSD**

**-------------------------**

**AJIT DOVAL-LOKMANYA TILAK NATIONAL AWARD**

లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా పుణెలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు 2026 సంవత్సరపు లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. లోకమాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ అవార్డును కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశ జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో అజిత్ దోవల్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక కీలకమైన జాతీయ భద్రతా నిర్ణయాలను అమలు చేయడంలో దోవల్ కీలక పాత్ర పోషించారనీ, దేశానికి ఆయన అందించిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించిందని తెలిపారు.

**S/B – AMIT SHAH**

ఈ సత్కారాన్ని స్వీకరించిన అజిత్ దోవల్ మాట్లాడుతూ, స్వేచ్ఛ అనేది కేవలం ఇష్టానుసారం ప్రవర్తించే స్వాతంత్ర్యం మాత్రమే కాదని, జాతీయ ప్రయోజనాలకే అన్నింటికంటే మొదటి స్థానం ఇచ్చే బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**US- IRAN CONFLICT**

ఇరాన్‌పై సైనిక చర్యను తీవ్రతరం చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరించారు. అమెరికా నౌకలపై దాడులను ఆపేసి, చర్చలకు తిరిగి వచ్చే వరకు అమెరికా దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. పశ్చిమాసియాలో పరిస్థితి మరింత దిగజారితే అక్కడి నుంచి వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉండాలని లేదా ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టడాన్ని పరిశీలించాలని అమెరికా విదేశాంగ శాఖ తన పౌరులకు కొత్త భద్రతా సలహాను జారీ చేసింది. అమెరికా మద్దతు ఉన్న కాల్పుల విరమణ ఒప్పందానికి తాము సిద్ధమని హమాస్ ప్రకటించినప్పటికీ, ఇజ్రాయెల్ కొత్త దాడులను కొనసాగించడంతో ఈ ఉద్రిక్తతలు లెబనాన్‌కు కూడా పాకాయి. మరోవైపు, తనపై దాడి జరిగితే పశ్చిమాసియాలోని కీలకమైన ఇజ్రాయెల్ మౌలిక సదుపాయాలపై  అమెరికా ఇంధన సౌకర్యాలపై దాడులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ హెచ్చరించింది.

**NSD**

-------------------------

**PERU - FLIGHT CRASH**

పెరూ దేశంలోని నాజ్కా నగర సమీపంలో ఒక పర్యాటక విమానం పొలంలో కూలిపోవడంతో పదమూడు మంది మృతి చెందారు. పెరూ ప్రాచీన తెగలు శతాబ్దాల క్రితం ఎడారిలో చెక్కిన పురాతన జియోగ్లిఫ్స్ అయిన ప్రసిద్ధ నాజ్కా లైన్స్‌ను వీక్షించడానికి టూరిస్టులను తీసుకెళ్తున్న విమానం కూలినట్లు నాజ్కా మున్సిపల్ ప్రభుత్వం సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

-------------------------

**CWG MEDALS**

గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్‌వెల్త్ క్రీడల పదవ రోజున నాలుగు విభాగాల్లో 16 పతకాలు సాధించడం ద్వారా భారతదేశం పతకాల పట్టికలో నాల్గవ స్థానానికి చేరుకుంది. ఈ జోరుతో భారతదేశం మొత్తం పతకాల సంఖ్య 39కి చేరింది, ఇందులో 13 స్వర్ణాలు, 17 రజతాలు  9 కాంస్య పతకాలు ఉన్నాయి. బాక్సింగ్ జట్టు 10 పతకాలతో అగ్రగామిగా నిలిచింది. పురుషుల పారా షాట్ పుట్  పురుషుల ట్రిపుల్ జంప్‌లో రెండేసి పతకాలు, అలాగే జూడో  అథ్లెటిక్స్‌లో ఒక్కొక్కటి చొప్పున భారత అథ్లెట్లు సాధించారు. కామన్‌వెల్త్ క్రీడలలో భారతీయ బాక్సర్లు చారిత్రాత్మక ప్రదర్శన కనబరిచారు. ఒకే ఎడిషన్‌లో ఏ దేశం సాధించని విధంగా అపూర్వమైన ఏడు స్వర్ణ పతకాలతో పాటు మూడు రజత పతకాలను కైవసం చేసుకున్నారు. కామన్‌వెల్త్ క్రీడలలో భారతదేశం తరఫున ఇది అత్యుత్తమ బాక్సింగ్ ప్రదర్శనగా నిలిచింది. బాక్సర్లు ప్రీతి పవార్, జాస్మిన్ లాంబోరియా, సాక్షి చౌదరి, ప్రియా ఘుంగాస్, అరుంధతి చౌదరి, సచిన్ సివాచ్  అంకుష్ పంగల్ స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు.

**NSD**

-------------------------

**PM-NASHA MUKT ABHIYAN:** Prime Minister Narendra Modi will launch the Nasha Mukt Yuva for Viksit Bharat Sankalp Abhiyan today through video conferencing. The launch will mark the beginning of a 100-week nationwide Jan Bhagidari campaign against substance abuse. Youth across the country from over 10 thousand locations will participate in the programme. MY Bharat Volunteers, MY Bharat National Service Scheme volunteers, youth clubs, schools, colleges, universities, NGOs, youth wings of industry associations and more than 125 partner spiritual organisations will also join the programme virtually. Under the campaign, weekly activities will be organised every Sunday across the country to promote

awareness and encourage public participation in building a drug-free society. The activities will include sports events, walkathons, meditation sessions, cultural programmes, awareness campaigns, nukkad nataks, discussion forums, art competitions and community engagement programmes. The initiative aims to inspire youth to stay away from substance abuse and encourage them to become ambassadors of positive social change in their communities.

**REV. UZBEKISTAN FM-INDIA VISIT:** Uzbekistan's Minister for Foreign Affairs, Saidov Bakhtiyor Odilovich, will undertake an official visit to India **from today** until the 5th of this month. According to the Ministry of External Affairs (MEA), during his visit, Odilovich will call on President Droupadi Murmu at Rashtrapati Bhavan and also meet External Affairs Minister (EAM) Dr. S Jaishankar. He is scheduled to attend a business forum in Delhi.

**NADDA-NEET PG REVIEW:** Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda has reviewed the preparedness for the National Eligibility-cum-Entrance Test for Postgraduate (NEET-PG) 2026 to ensure the smooth, secure, transparent and technology-enabled conduct of the examination. The exam is scheduled to be held on the 30th of this month. During the meeting, the Minister assessed the preparedness of the National Board of Examinations in Medical Sciences (NBEMS), technology partners and other stakeholders involved in conducting the examination. He was briefed on examination logistics, candidate facilitation measures, the security architecture and the technology-driven interventions introduced for NEET-PG 2026. The Minister stressed that every effort must be made to ensure a fair, transparent and candidate-friendly examination while upholding the highest standards of integrity and security. Mr Nadda also urged aspirants not to fall prey to rumours and rely only on official communications issued by NBEMS and the Ministry of Health and Family Welfare. He highlighted that the final question paper is selected through a highly secure, encrypted and time-bound process shortly before the commencement of the examination, with multiple layers of technological and operational safeguards ensuring its confidentiality until the scheduled start time. The Minister also reviewed the comprehensive security arrangements put in place for the examination. Further, Mr Nadda directed

all concerned agencies to maintain close coordination to ensure that every candidate experiences a smooth, secure and hassle-free examination process. According to the Ministry of Health and Family Welfare, a total of 2 lakh 73 thousand and 183 candidates have registered for NEET-PG 2026, representing an increase of over 12.5 percent compared to the previous year. The examination will be conducted in a single shift across approximately 340 cities and over 13 hundred examination centres.

**US- IRAN CONFLICT:** US President Donald Trump has threatened to intensify military action against Iran, warning that American strikes will continue until Tehran halts attacks on shipping and returns to negotiations. The escalating hostilities come even as the US State Department issued a fresh security advisory urging Americans in the West Asia to consider leaving the region or be prepared to depart if the conflict worsens. The renewed tensions also spilled into Gaza and Lebanon, with Israel carrying out fresh strikes despite Hamas announcing it was prepared to disarm under a US-backed ceasefire framework. Meanwhile, Iran has warned that it is ready to strike key Israeli infrastructure and American energy facilities across the West Asia if it comes under attack.

**PERU - FLIGHT CRASH:** In Peru, Thirteen people were killed after a tourist plane crashed into a field near the city of Nazca. According to a statement posted by Nazca's municipal government on social media, the aircraft was carrying tourists on a sightseeing flight over the famed Nazca Lines, an ancient geoglyphs etched into the desert by Peru's Indigenous inhabitants centuries ago. The municipal government said the aircraft, operated by Peruvian airline Aerodiana, had departed from the nearby city of Ica. Peruvian authorities said the cause of the accident is under investigation. <><>

**CWG MEDALS:** India climbed to fourth place in the Commonwealth Games 2026 medal standings in Glasgow following winning 16 medals across four disciplines on a memorable Day 10th. This surge brought India's tally to 39 medals, comprising 13 gold, 17 silver, and 9 bronze. The boxing team led the charge with 10 medals. India's athletes added two medals each in the men's para shot put and men's triple jump, while one

each in judo and athletics. Indian boxers delivered a historic performance at the Commonwealth Games, securing unprecedented seven gold medals, highest by any nation in a single edition of the Games, along with three silver medals. This marks India's best-ever boxing campaign at the Commonwealth Games. Boxers Preeti Pawar, Jaismine Lamboria, Sakshi Chaudhary, Priya Ghanghas, Arundhati Choudhary, Sachin Siwach, and Ankush Panghal clinched the gold medals.

**PM-SWAMI VIVEKANANDA CULTURAL YOUTH CENTRE**

Prime Minister Narendra Modi inaugurated the Swami Vivekananda Cultural Youth Centre Viveka Smaraka in Mysuru this evening. The memorial commemorates Swami Vivekananda’s historic visit to Mysuru in 1892 when he met Dewan of Mysore Sir K Sheshadri Iyer and received financial assistance from Mysore Maharaja Sri Chamarajendra Wadiyar for his journey to the USA to participate in the Parliament of Religions in Chicago. Addressing the gathering on this occasion, Prime Minister Modi said, Swami Vivekananda truly embodied the spirit of India. He highlighted that country's youth are driving global growth. **S/B PM** Earlier, the Prime Minister was shown around the Viveka Smaraka where he paid flower tributes at the Swamy Vivekananda statue. He also sat in meditation and later planted sapling at the Smarak. Chief Minister of Karnataka D K Shivakumar, Governor Thaawarchand Gehlot and the President of Ramakrishna Math Srimat Swami Gautamanandaji Maharaj were present on this occasion.